# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 137 పేజీలు - 6 శుక్రవారం 11 ఏప్రిల్ 2025


## ఎర్రకోట, జామా మస్జిద్‌కు బాంబు బెదిరింపు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ:ఏప్రిల్ 10:**

ఎర్రకోట, జామా మస్జిదును లక్షంగా చేసుకుని బాంబులు పెట్టినట్లు గురువారం ఉదయం బెదిరింపులు రావడంతో భద్రతా బలగాలు హుటాహుటిన కార్యరంగంలోకి దిగాయి. పూర్తిగా తనిఖీ చేసినట్లు ఢిల్లీ అగ్నిమాపక సేవల అధికారి ఒకరు తెలిపారు. ఆ స్మారక ప్రాంగణాలలో బాంబులున్నట్లు ఉదయం 9.03 గంటలకు ఫోన్ కాల్ వచ్చిందని దాంతో భద్రతా బలగాలు హుటాహుటిన ఆ ప్రదేశాలకు వెళ్లి విస్తృతంగా తనిఖీ చేశాయని ఆయన తెలిపారు. 'మేము అగ్నిమాపక శకటాలను ఆ ప్రదేశాలకు పంపాము. అక్కడ పూర్తిగా తనిఖీ చేశాము. అయితే మాకు అనుమానస్పద వస్తువేది లభించలేదు' అని ఆ అధికారి వివరించారు.



● సైనిక స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్ ● విద్యారంగాన్ని పటిష్టం చేయడమే లక్ష్యం ● యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు శంకుస్థాపనలో రేవంత్ ● ఆలోచన చేస్తున్నామన్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

## తెలంగాణలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి



**తొలి అక్షరం/హైదరాబాద్, ఏప్రిల్ 10:** తెలంగా ణ రాష్ట్ర వ్యాప్తంగా గురువారం వర్షం బీభత్సం సృష్టించింది. కొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వర్షం కూడా కురిసింది. అయితే భారీ వర్షం ధాటికి పలు ప్రాంతాల్లో పిడుగులు కూడా పడ్డాయి. రెండు వేర్వేరు ప్రాంతాల్లో పిడుగులు పడటంతో ఇద్దరు మృత్యువాత పడ్డారు. సంగారెడ్డి జిల్లాలో ఓ కళాశాల విద్యార్థి పిడుగుపాటు-కు మరణించాడు. కొండాపూర్ మండలం గంగారం గ్రామానికి వివరాలు 2లో

# ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ స్కూల్ విధానం...

**తొలి అక్షరం/హైదరాబాద్, ఏప్రిల్ 10:** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ స్కూల్ విధానం ప్రవేశపెట్టాలన్న ఆలోచన చేస్తున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వ విద్యా విధానంలో ప్రాథమిక స్థాయిల్లోనే అస్పష్టత ఉన్నదని గమనించి, ఆలోచన చేసి ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విధానం ప్రవేశపెట్టాలన్న ఆలోచన చేసినట్టు వివరించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా గతేడాది శంకుస్థాపన చేసిన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ (వైఐపిఎస్)ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. హైదరాబాద్ మంచిరేవులలో ఏర్పాటు చేసిన పోలీస్ స్కూల్‌ను ప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడారు. విద్య, ఉద్యోగం, ఆరోగ్యం ప్రజా ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతలు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉందని సంపూర్ణంగా విశ్వసిస్తున్నా అన్నారు. తరగతి గదులను బలంగా నిర్మించినప్పుడే ఈ దేశ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. ప్రజలు మాకిచ్చిన అధికారం ప్రజలకు ఉపయోగపడాలన్నారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడాలన్నారు. యంగ్ ఇండియా మా బ్రాండ్ అందుకోసం ప్రభుత్వం అన్ని విధాలుగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ బేసిక్ ఎడ్యుకేషన్‌లో విధానంలోనే చిన్న అస్పష్టత ఉన్నదని నిపుణులతో ఎడ్యుకేషన్ కమిషన్ వేశాం అన్నారు. నిపుణులతో చర్చించాం అని, ప్రభుత్వ బడుల్లో ప్రీస్కూల్ విధానం ప్రవేశపెట్టాలని ఆలోచన చేశాం అన్నారు. ప్రైవేటు స్కూళ్లల్లో ఎలాగైతే పిల్లలకు రవాణా సౌకర్యం ఉంటుందో అదే తరహాలో నిరుపేద కుటుంబాల పిల్లలకు ఉచితంగా రవాణా సదుపాయాలు కల్పించి వారికి ఉత్తమమైన ప్లే స్కూల్ విద్యను అందించాలని నిర్ణయించామన్నారు. రాష్ట్రంలో 29 వేల వివరాలు 2లో

# కూకట్‌పల్లిలో అగ్ని ప్రమాదం..

- భారీగా ఆస్తి నష్టం



**తొలి అక్షరం/హైదరాబాద్, ఏప్రిల్ 10:** కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. గురువారం తెల్లవారుజామున కాపర్ రీసైక్లింగ్ యూనిట్‌లో అగ్ని ప్రమాదం సంభవించగా.. స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం వివరాలు 2లో

## కాంగ్రెస్ అంటేనే కబ్జాలు....

# కక్ష సాధింపులు

- నత్తనడకన పనులు సాగుతున్నాయన్న కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్, 10:** ఎస్ఆర్డీపీ పథకం కింద హైదరాబాద్‌లో చేపట్టిన పనులు 16 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పూర్తయినవాటికి సున్నా లేసి రిబ్బన్ కటింగ్ చేశారు కానీ నిర్మాణంలో ఉన్నవాటి పురోగతిని సమీక్షించ కుండా గాలికి వదిలేశాని మండిపడ్డారు. కాంగ్రెస్ అంటే కమీషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా అని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా అని నిలదీశారు. అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదని ఎక్స్ వేదికగా దుయ్యబట్టారు. నాడు వాయువేగంతో ఎస్ఆర్డీపీ పథకం కింద ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జీలు నిర్మించాం. కానీ 6 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్న పనులు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఫలక్ నుమా ఆర్వోబీని వివరాలు 2లో

## మహాత్మా జ్యోతి రావు పూలే స్ఫూర్తితో ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు పోతుంది: మంత్రి పొన్నం ప్రభాకర్



**తొలి అక్షరం/హైదరాబాద్, ఏప్రిల్ 10:** కుల వివక్షకు వ్యతిరేకంగా సమ సమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులు అర్పించారు. దేశానికి జ్యోతిబాపులే అందించిన సేవలను ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ స్మరించుకున్నారు. వర్ణవివక్షను రూపు మాపడం కోసం దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం ,మహాత్మా జ్యోతిరావు పూలే ఆచరించిన కార్యచరణ మహోన్నత మైందని తెలిపారు. భారతదేశంలో అట్టడుగు వర్గాలపై జరుగుతున్న దాస్టికాలపై పోరాటం చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే. తన జీవితాన్ని భార్య సావిత్రిబాయి సహకారంతో పోరాటం ప్రతిఘటన సంస్కరణకు అంకితం చేసిన మహోన్నతుడాయన.కుల లింగ వివక్షతకు తావు లేకుండా విద్యా సమానత్వం ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతా యని పూలే ఆలోచన విధానాన్ని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు తీసుకెళు ుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా పాలన వివరాలు 2లో



## తెలంగాణలో ఎవరు అడ్డుకున్నా బిజెపిదే అధికారం

- రేవంత్ రెడ్డి సహకారంతోనే అధికారం చేపడతాం
- బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ సంచలన కామెంట్స్

**తొలి అక్షరం/హైదరాబాద్, ఏప్రిల్ 10:** తెలంగాణలో ఎవరు అడ్డుకున్నా బిజెపిదే అధికారం అని, రేవంత్ రెడ్డి సహకారంతోనే అధికారం చేపడతామని బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణ లో బీజేపీ అధికారం రావడం అనేది తమ వివరాలు 2లో

## తెలంగాణ పల్లెలకు చేరువగా ఇంటర్నెట్

- ప్రతి ఇంటికీ సాంకేతికత చేరాలన్నదే లక్ష్యం
- ఐటి శాఖ మంత్రి శ్రీధార్ బాబు వెల్లడి



## మరో మూడ్రోజుల పాటు ఉరుములతో వర్షం

- హైదరాబాద్‌లోపలు చోట్ల ఈదురుగాలుల వర్షం
- అప్రమత్తంగా ఉండాలని జిహెచ్ఎంసి సూచన



**తొలి అక్షరం/హైదరాబాద్, ఏప్రిల్ 10:** హైద రాబాద్ నగరంలో గురువారం సాయంత్రం పలు చోట్ల వర్షం కురిసింది. ఉదయం నుంచే వాతావరణం చల్లబడగా.. సాయంత్రానికి వర్షం మొదలైంది రాజధాని హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో గురువారం మధ్యాహ్నం నగరమంతా చల్లని వాతావరణం ఏర్పడింది. ఉక్కపోత నుంచి నగర ప్రజలకు వివరాలు 2లో

## నేడు దుస్తుల పరిశ్రమను ప్రారంభించనున్న మంత్రులు...

- సిరిసిల్లలోని పెద్దూరు ఆపేరెల్ పార్కులో రూ.102 కోట్లతో ఏర్పాటు



**తొలి అక్షరం/సిరిసిల్ల, ఏప్రిల్ 10 :** సిరిసిల్లలోని పెద్దూరు ఆపేరెల్ పార్క్ లో రూ.102 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక దుస్తుల పరిశ్రమను వ్యవసాయ, జౌళి, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఐటీ, పరిశ్రమల మంత్రి డి.శ్రీధర్ బాబులు శు క్రవారం ప్రారంభిస్తారు. పారంభ కార్యక్రమం ఏర్పాట్ల గురించి గురువారం సచివాలయంలో ఆ శాఖ వివరాలు 2లో

## తెలంగాణలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి

(మొదటి పేజీ తరువాయి)

చెందిన సంతోష్ కాలేజీకి వెళ్లి వస్తుండగా.. భారీ వర్షం పడటంతో చెట్టు- కిందకు వెళ్లాడు. చెట్టు- కింద ఉన్న సమయంలో పిడుగుపడి సంతోష్ మృతి చెందాడు. మరోవైపు నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం ఆములూరులో చిన్న రాములు అనే వ్యక్తి పిడుగుపాటు-కు మృతి చెందాడు. పొలంలో గొర్రెలు కాస్తుండగా.. పిడుగుపడటంతో రాములు మరణించాడు.

## కూకట్‌పల్లిలో అగ్ని ప్రమాదం..

(మొదటి పేజీ తరువాయి)

అందించారు. వెంటనే ఘటనస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బ ంది మూడు ఫైర్ ఇంజిన్లు, 10 వాటర్ ట్యాంకులతో మంట లను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో రూ.కోటి విలువైన కాపర్ తుక్కు దహనమైంది. అంతేకాక.. ఈ ప్రమాదం కారణంగా పక్కనే ఉన్న 'డాకన్ సీ' అనే కంపెనీలో రూ.కోటి విలువైన ముడి సరుకు, యంత్ర సామాగ్రి దెబ్బతిన్నాయి.

## కాంగ్రెస్ అంటేనే కబ్జాలు.... కక్షసాధింపులు

(మొదటి పేజీ తరువాయి)

పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు పెట్టి చంచల్ గూడా జైలుకు పంపే శ్రద్ధ దాని ముందున్న ఫ్లై ఓవర్ పూర్తి చేయడంపై లేదని మండిపడ్డారు. శిల్పా లేఅవుట్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయానికి కలిపే రెండో లెవెల్ వంతెనది అదే దుస్థితి ఉంది. శాస్త్రిపురం ఆర్వోబీ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పూర్తయిన వాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగులు చేశారు. నిర్మాణంలో ఉన్న వాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశారు. కాంగ్రెస్ అంటే కమిషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా ? ?హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా! ?అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్ లను ఉసిగొల్పడం కాదు!' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## మావోయిస్టుల చర్యలను సహించం

### - ములుగు ఎస్పీ ఘాటు హెచ్చరిక

**తొలి అక్షరం/ములుగు,ఏప్రిల్10:** ప్రజల్లో భయం కలిగించే ప్రయత్నాల్లో భాగంగా చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడుతున్న మావోయిస్టులకు జిల్లా ఎస్పీ ఘాటు హెచ్చరిక చేశారు. సరైన మార్గం కాదని స్పష్టం చేశారు. ములుగు జిల్లా కర్రెగుట్టల ప్రాంతంలో మావోయిస్టులు బాంబులు పెట్టినట్టు- మంగళవారం ఓ లేఖ ద్వారా ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ లేఖపై ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ స్పందించారు. అడవుల్లో నివసిస్తూ తమ జీవనోపాధిని సాగిస్తున్న ఆదివాసీలపై ఈ విధమైన బెదిరింపులు న్యాయసమ్మతం కావని ఎస్పీ చెప్పారు. అడవి ఉత్పత్తులపై ఆధారపడే ఆదివాసుల జీవనశైలి కాపాడాల్సిన అవసరం ఉందని, బాంబుల పేరిట వారిని భయభ్రాంతులకు గురిచేయడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నట్టు- తెలిపారు. ఇలాంటి చర్యలు కేవలం వారి జీవనోపాధినే కాదు, సమాజ శాంతియుత వాతావరణాన్నీ ప్రభావితం చేస్తాయని ఎస్పీ పేర్కొన్నారు. మావోయిస్టుల బెదిరింపులకు భయపడాల్సిన అవసరం ప్రజలకెందుకోదని, ములుగు పోలీసులు ప్రజలకీ పూర్తి భద్రత కల్పించే బాధ్యత తీసుకుంటారని హామీ ఇచ్చారు. అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ ఆపరేషన్లను ముమ్మరం చేసినట్టు వెల్లడించిన ఎస్పీ, మావోయిస్టులకు సహకరించే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోబోతున్నామని హెచ్చరించారు. చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించిన వారిని వదిలిపెట్టేది లేదన్నారు. ఆదివాసుల సంక్షేమం కోసం పోలీసులు ఎల్లప్పుడూ ముందుండి పని చేస్తారని, వారి హక్కులు, భద్రతను కాపాడేందుకు తాము నిరంతరం సిద్ధంగా ఉన్నామని ఎస్పీ శబరీష్ తెలిపారు.

## వ్యభిచార గృహాలతో సంబంధం

### - భారత సంతతి సిఇవో అరెస్ట్

**తొలి అక్షరం/వాషింగ్టన్,ఏప్రిల్10:** అమెరికాలో వ్యభిచార గృహాలతో సంబంధాలున్నాయన్న ఆరోపణలతో భారత సంతతి సీఈఓ అనురాగ్ బాజ్‌పాయ్ అరెస్టయ్యారు. క్లీన్ వాటర్ స్టార్టప్ గ్రేడియంట్ సీఈఓగా పనిచేస్తోన్న అనురాగ్ బాజ్‌పాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు న్యూయార్క్ పోస్ట్ ఓ కథనాన్ని ప్రచురించింది. ఆ వ్యభిచార గృహాల్లో గడిపి, ఎక్కువ మొత్తంలో చెల్లించిన వారిజాబితాలో ఆయన పేరు కూడా ఉందని బోస్టన్ ఏరియా కోర్టుకు సమర్పించిన పత్రాల్లో ఉన్నట్లు పేర్కొంది. వైద్యులు, న్యాయవాదులు, ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ కాంట్రాక్టర్లకు చెందిన ప్రత్యేక గ్రూప్‌లో అనురాగ్ పేరు ఉందని విచారణాధికారులు వెల్లడించారు. ఈ వ్యవహారంలో తమ బాస్ పేరు ఉండటంతో గ్రేడియంట్ సంస్థ సిబ్బంది ఆందోళన వ్యక్తంచేశారు. ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అయితే సంస్థ మాత్రం అనురాగ్‌కు మద్దతు ప్రకటించడంతో పాటు- న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని వ్యక్తంచేసింది. బోస్టన్‌లో గ్రేడియంట్ సంస్థను స్థాపించిన వారిలో అనురాగ్ ఒకరు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో పాఠశాల విద్యను పూర్తి చేసిన ఆయన.. 2006లో యూనివర్సిటీ- ఆఫ్ మిస్సౌరి-కొలంబియా నుంచి మెకానికల్ ఇంజినీరింగ్ పట్టా పొందారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ స్కూల్ విధానం...

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ స్కూళ్లు ఉంటే, వాటిల్లో 18.50 లక్షల మంది పిల్లలు చదువుతున్నారన్నారు. ప్రైవేటులో 11,500 స్కూళ్లు ఉంటే వాటిల్లో 30 లక్షల మంది విద్యార్థులున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ క్వాలిఫికేషన్స్ ఉన్న వారు పని చేస్తున్నప్పటికీ విద్యార్థులు చేరడం లేదంటే మన విధానంలోనే లోపం ఎక్కడుందో ఆలోచన చేశాం అన్నారు. 5 సం.ల వయసు ఉంటేనే ప్రభుత్వ స్కూళ్లకు పంపాలన్న నిబంధన ఉందన్నారు. అదే ప్రైవేటు స్కూళ్లల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ అంటూ విధానం ఉండటంతో తల్లిదండ్రులు ప్రైవేటు స్కూళ్లల్లో చేర్పిస్తున్నారన్నారు. మూడేళ్లు ప్రైవేటు స్కూళ్లల్లో చదివించి ఒకటవ తరగతికి ప్రభుత్వ స్కూళ్లకు ఎవరూ మార్చడం లేదన్నారు. విధి నిర్వహణలో కాలం గడుపుతూ కుటుంబాలకు సమయం ఇవ్వలేక, పిల్లల చదువులపై సరైన దృష్టిని సారించలేక వారు ఎలా చదువుకుంటున్నారో తెలియక ఆందోళన పడుతున్న పోలీసు సిబ్బందికి యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఒక మంచి అవకాశం అన్నారు. హెూంగార్డు నుంచి డీజీపీ స్థాయి అధికారి వరకు కాకీ డ్రెస్ వేసుకునే ప్రతి పోలీసుకు ఈ స్కూల్ అత్యంత ప్రాముఖ్యమైనదన్నారు. పోలీసు సిబ్బంది ఆలోచన, వారిలోని ఆవేదనపై నాకు ఒక స్పష్టమైన అవగాహన ఉందన్నారు. గతంలో పాలించిన ముఖ్యమంత్రులకు ఒక్కో అంశంపై ఒక్కొక్కరు ప్రాధాన్యతగా ఒక బ్రాండ్‌ను క్రియేట్ చేసినట్టే యంగ్ ఇండియా అన్నది మా బ్రాండ్ అన్నారు. పెద్ద పెద్ద సంస్థల భాగస్వామ్యంతో స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం అన్నారు. వైఐఎస్ యూ తో పాటు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ మొదలు పెట్టుకున్నాం అన్నారు. మాస్టర్స్ చేయడానికి వీలు కల్పించాలన్న ఉద్దేశంతో స్కిల్స్ యూనివర్సిటీలో డిగ్రీని కూడా ప్రవేశపెట్టాం అన్నారు. ఆ వర్సిటీలో మొదటి బ్యాచ్‌కు నూటికి నూరు శాతం ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఇదే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ విషయంలో కూడా 58 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను చేపట్టాం అన్నారు. ఆర్మీ స్కూల్, సైనిక్ స్కూల్, డిఫెన్స్ అకాడమీ అంటూ రకరకాల బ్రాండింగ్‌తో గొప్ప గొప్ప స్కూళ్లు ఉన్నట్టుగానే సమాజంలో నిత్యం సేవలు అందిస్తున్న పోలీసు కుటుంబాల పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో పోలీసు స్కూలును ప్రారంభించాం అన్నారు. పోలీసు స్కూల్‌లో చదివామన్న ఒక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకోవడానికి ఈ స్కూల్ ను తీర్చిదిద్దాలన్నారు. అందుకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది. ముఖ్యమంత్రిగా నేను మీతో ఉంటా అన్నారు. నిధులు, అనుమతులు ఏం కావాలన్నా ఇబ్బంది రాదని మాట ఇస్తున్నా అన్నారు. కేజీ నుంచి పీజీ వరకు మీ స్కూల్‌ను మీరు తీర్చిదిద్దుకోండని చెప్పారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఎన్నో కంపెనీలకు పోలీసులు రక్షణ కల్పిస్తూనే ఉన్నారన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఆ సంస్థలు కొన్ని నిధులను అందించాల్సిన బాధ్యత ఉంది. పోలీస్ స్కూల్‌కు వంద కోట్లతో కార్పస్ ఫండ్ ఉండే విధంగా ఆలోచనలు చేయండని, అందుకు అవసరమైన సహకాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. తక్కువ సమయంలో మంచి క్యాంపస్‌ను తయారు చేసినందుకు అభినందనలు తెలిపారు. పోలీసు కుటుంబాల పిల్లలు వీలైనంత మందిని ఇక్కడ చదివించుకోండని అన్నారు. వారికి ఇంకా మెరుగైన వసతులు ఏర్పాటు చేయడంపై ఆలోచన చేద్దాం అన్నారు. విద్య విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దు, మీ పిల్లల్లో స్ఫూర్తిని నింపండని ముఖ్యమంత్రి చెప్పారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, లోక్‌సభ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, తెలంగాణ డీజీపీ జితేందర్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్, యంగ్ ఇండియా పోలీస్ అకాడమీ, స్కూల్ ఇంచార్జ్ సీవీ ఆనంద్, గ్రేహౌండ్స్ అదనపు డీజీ స్టీఫెన్ రవీంద్ర, ఇతర పోలీసు ఉన్నతాధికారులు, పోలీసు కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

## తెలంగాణలో ఎవరు అడ్డుకున్నా బిజెపిదే అధికారం

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ నేతల చేతుల్లోనే ఉందని, నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన కామెంట్స్ చేశారు. దీనికి రేవంత్ రెడ్డి సహకారం కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన ఎంపీ అరవింద్.. రేవంత్ రెడ్డి.. కేసీఆర్ కంటే అత్యంత ప్రమాదకారి అని.. హైదరాబాద్‌ను బేస్‌మెంట్‌త సహా కూల్చివేయడం ఖాయం అని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాజకీయాలను చూస్తే తన చిన్నప్పుడు స్కూల్‌లో చదువుకున్న పాఠం గుర్తుకు వస్తోందన్నారు. రేవంత్ రెడ్డి పద్ధతి, పనితీరు ఇన్‌స్టిట్యూషన్స్ ఆర్ నాట్ కర్షప్ట్ ఇండివిజువల్స్ కరప్ట్ అన్న విధంగా ఉందంటూ విమర్శలు గుప్పించారు. ఈ సూత్రం సీఎం రేవంత్ రెడ్డికి, తెలంగాణ బీజేపీకి సరిగ్గా వర్తిస్తుందన్నారు. తెలంగాణలో బీజేపీని అడ్డుకోవడం నీ వల్ల కాదు కదా.. నీ బాస్ రాహుల్ గాంధీ వల్ల కూడా కాదంటూ సీఎ రేవంత్ రెడ్డికి ఎంపీ అరవింద్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బీజేపీని అడుగు పెట్టనివ్వము అన్నంత ఈజీగా కాదన్నారు. తన రెండు అడుగులు చాలు.. తెలంగాణలో బీజేపీ ఉందని చెప్పడానికి అని వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాడమనే అంశం తమ పార్టీ నేతల చేతిలోనే ఉందన్న ఎంపీ.. ఇందుకు రేవంత్ రెడ్డి సహకారం కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. కేటీఆర్‌కు ఉన్న దమ్ము ధైర్యం నీకు లేదా అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఎంపీ ప్రశ్నించారు. నిన్ను జైల్లో వేసిన వారిని ఎందుకు జైలుకు పంపలేకపోతున్నావ్ అంటూ సీఎం రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు.ముఖ్యమంత్రికి రోషం, పౌరుషం లేదంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పైనా ఎంపీ అరవింద్ విరుచుకుపడ్డారు. కేటీఆర్ ఓ బచ్చా అని.. అతను ఏం మాట్లాడుతాడో అతనికే తెలియదని వ్యాఖ్యానించారు. హెచ్‌సీయూ భూములన కబ్జా చేసిన బీజేపీ ఎంపీ ఎవరో దమ్ముంటే బయటపెట్టాలని కేటీఆర్‌కు ఎంపీ ధర్మపురి అరవింద్ సవాల్ విసిరారు.

## మరో మూడ్రోజుల పాటు ఉరుములతో వర్షం

(మొదటి పేజీ తరువాయి)

ఉపశమనం కలిగింది. వారం రోజుల క్రితం వాన దంచికొట్టిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు భారీగా నమోదు అయ్యాయి. మళ్లీ ఇవాళ కాస్త ఎండలు నెమ్మదించాయి. మియాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మేడ్చల్, గగిల్లాపూర్ తదితర ప్రాంతాల్లో చిరు జల్లులు పడ్డాయి. ఎస్ఆర్ నగర్, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లు జలమయం అయ్యాయి. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో వర్షాలు పడుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్‌లో ఇవాళ తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు కొనసాగే అవకాశం ఉందని వెల్లడించింది. నగరంలో రానున్న 48 గంటల పాటు- ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని పేర్కొంది. ఇదిలావుంటే రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు- ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, మహబూబా బాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే సూచనలున్నాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీచేసినట్లు తెలిపింది. కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉంది. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసే అవకాశం ఉంది. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వడగళ్ల వాన కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడుతోంది. ఈ గాలి దుమారానికి పలు ప్రాంతాల్లోని భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ హెచ్చరించింది. అలాగే భారీ వర్షాలు, ఈదరుగాలులు నేపథ్యంలో మాన్‌సూన్, డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు- వివరించింది. విపత్కర పరిస్థితులు ఎదురైతే.. వెంటనే జీహెచ్ఎంసీ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 040-2111-1111కు కాల్ చేయాలని నగర వాసులకు సూచించింది. ఆఫీసులు ముగిసిన తర్వాత ఇంటికి వెళ్లే వాహనదారులు చాలా జాగ్రత్తతో వెళ్లాలని అప్రమత్తం చేసింది. అలాగే కరెంట్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నిలువ వద్దని ప్రజలకు తెలిపింది. ఐటీ- కారిడార్‌లోని ఉద్యోగాలు ఒకే సారి రోడ్లపైకి రావొద్దని నగర ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ఓ వేళ మీరు వెళ్లే రహదారుల్లో భారీగా ట్రాఫిక్ ఉంటే.. 100కు కాల్ చేసి.. మీరు ఏ ప్రాంతంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నారో చెబితే.. ఆ పీఎస్ పరిధిలోని పోలీసులు నిమిషాల్లో అక్కడి చేరుకొని.. ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తారని ట్రాఫిక్ విభాగం పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు.



## మహాత్మా జ్యోతి రావు పూలే స్ఫూర్తితో ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు పోతుంది: మంత్రి పొన్నం ప్రభాకర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం జ్యోతి బాపులే ను స్మరించుకుంటూ ప్రగతి భవన్ కు మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ గా నామకరణం చేసుకున్నామని గుర్తు చేశారు. జ్యోతిబాపూలే విద్యా కు ఇచ్చిన ప్రధాన్యత తో వెనబడిన తరగతుల గురుకులాలకు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాలుగా ముందుకు వెళు న్నాయి. తెలంగాణలో సామాజిక న్యాయం కోసం దేశానికే దిక్సూచిగా తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేసుకున్నామని వెల్లడించారు. బీసీలకు 42% రాజకీయ విద్య ఉద్యోగాలు రిజర్వేషన్లు పెంచడానికి చట్టం చేసుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకుపోతూ సామాజిక న్యాయం ఆర్థిక అభివృద్ధి తదితర అంశాలతో ముందుకు పోతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

## తెలంగాణ పల్లెలకు చేరువగా ఇంటర్నెట్

- ప్రతి ఇంటికీ సాంకేతికత చేరాలన్నదే లక్ష్యం
- ఐటిశాఖ మంత్రిశ్రీధార్ బాబు వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్, ఏప్రిల్ 10:** ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఐటిశాఖ మంత్రిశ్రీధార్ బాబు అన్నారు. చివరి గ్రామం, చివరి ఇంటి వరకు ఫైబర్ కనెక్టివిటీ చేర్చే పనిలో ఉన్నామని చెప్పారు. పేద, మధ్యతరగతి, పెద్ద తరగతి ప్రజలందరికీ సమానంగా సేవలు అందించాలన్నదే మా ధ్యేయం అని అన్నారు. ఫింగర్‌టిప్‌లో సమాచారం ఉండేలా సాంకేతిక వనరులు అందిస్తున్నాం. ఇవన్నీ అతి తక్కువ ధరకు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం వచ్చే ఆరు నెలల్లో పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుందని అన్నారు. ఇప్పటికే నాలుగు గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతంగా నడుస్తోంది. అక్కడ ప్రజలు ఎంతో హర్షిస్తున్నారని చెప్పారు. ప్రతి ఇంటిలో స్మార్ట్ టీవీ ద్వారా టెలిఫోన్, కంప్యూటర్ సదుపాయాలు లభించేలా తయారు చేస్తున్నారని, ఇది విద్య, సమాచారం పరంగా ప్రజలకు చాలా ఉపయోగకరంగా మారనుందని వివరించారు. ఇప్పటివరకు దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా 43,000 కిలోమీటర్ల ఫైబర్ నెట్‌వర్క్ ఏర్పాటు- చేస్తున్నాం. ఇది దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్ట్‌గా నిలవనుందని మంత్రి చెప్పారు. అంతేకాకుండా.. '2013లో ప్రభుత్వం ఇఃూకర ద్వారా గ్రామాల్లో ఫైబర్ నెట్‌వర్క్ ఇవ్వాలని ప్రారంభించింది. రాష్ట్ర విభజన తరువాత గత ప్రభుత్వం దీన్ని కొనసాగించింది. ఇప్పుడు మేము దీనిని పూర్తిగా పూర్తి చేయబోతున్నాం. మా ప్రభుత్వానికి సంవత్సరం నాలుగు నెలలు పూర్తవుతున్న ఈ సమయంలో, మిగిలిన 40 శాతం పనులు పూర్తి చేశాం. మిగిలినవన్నీ సమయానుకూలంగా పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

## నేడు దుస్తుల పరిశ్రమను ప్రారంభించనున్న మంత్రులు...

(మొదటి పేజీ తరువాయి)

ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, ఇతర అధికారులతో మంత్రులు సమీక్ష జరిపారు.అంతంత మాత్రం ఆదాయంతో ఇబ్బంది పడుతున్న బీడీలు చుట్టే మహిళలు, పద్మశాలి సామాజిక వర్గం వారికి కుట్టు పనిలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నారన్నారు. పారిశ్రామిక షెడ్లు, విద్యుత్ సరఫరా లాంటి మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించగా బెంగళూరుకు చెందిన టెక్స్ పోర్ట్ ఇండస్ట్రీస్ రూ.40 కోట్లతో యంత్రాలను ఏర్పాటు చేసి పరిశ్రమను ఏర్పాటు చేసిందన్నారు. ఇక్కడ రూపొం చిన దుస్తులను 'టెక్స్ పోర్ట్' వంద శాతం ఎగుమతి చేస్తుందన్నారు. ఏటా రూ.300 కోట్ల విలువైన దుస్తులను టామీ హిల్ఫిగర్, రాబర్ట్ గ్రాహం, వ్యాన్స్, మైఖేల్ కోర్స్ లాంటి అంతర్జాతీయ బ్రాండ్లకు సరఫరా చేస్తుందన్నారు. ఏటా 70 లక్షల పీస్ లు తయారు అవుతాయన్నారు. ప్రస్తుతం వెయ్యి కుట్టు మిషన్లను ఏర్పాటు చేసి రెండు షిఫ్టుల్లో 1600 మంది మహిళలకు ఉపాధి కల్పిస్తారన్నారు. మరో 3 ఏళ్లలో ఇంకో 2000 కి ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయన్నారు. ప్రారంభ కార్యక్రమం అనంతరం మంత్రులు తుమ్మల, శ్రీధర్ బాబు ఉద్యోగాలు పొందిన మహిళలకు నియామక పత్రాలు అందజేస్తారన్నారు. 1.73 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో టీజీఐఐసీ బిల్ట్ టు సూట్ యూనిట్ ను నిర్మించిందన్నారు. దీనికి రూ.62 కోట్ల వ్యయం అయ్యిందన్నారు.




# పెద్దపల్లిలో విషాదం..

- బిడ్డకు ఉరేసి... తల్లి ఆత్మహత్య..



తొలి అక్షరం/పెద్దపల్లి: పెద్దపల్లి పట్టణంలో బుధవారం రాత్రి తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బిడ్డకు ఉరివేసి తాను ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకుంది. పట్టణంలోని టీచర్స్ కాలనీలో నివాసముంటున్న జూలపల్లి కి చెందిన లోక వేణుగోపాల్ రెడ్డి ఎల్ఐసి లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నాడు. రామడుగు మండలానికి చెందిన సాహితీ రెడ్డితో నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక కూతురు రితన్య రెడ్డి (3)ఉంది. బుధవారం రాత్రి కూతురు కి ఉరివేసి, తల్లి సాహితి కూడా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్యకు గల కారణాలు, తెలియాల్సి ఉంది.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఆహ్వానం




తొలి అక్షరం/మంథని: మండల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సభ్యులకు నాయకులకు నమస్కారం రేపు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని, రచ్చపెల్లి గ్రామంలో తేది 11-04-2025 ఉదయం 10.00 గంటలకు కార్యక్రమం నిర్వహించబడునుకావున ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొనగలరు. అయిలి ప్రసాద్మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంథని సాదుల శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంథని వారి ఆహ్వానం.


## ఐఎన్ టియుసి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ నియామకం



తొలి అక్షరం/మంథని:ఏప్రిల్ 10: ఐఎన్ టియుసి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా మంథని సంపత్ నియామకమయ్యారు. తెలంగాణ ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని సంపత్ ను నియమిస్తూ గురువారం సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలు,హక్కులు,కార్మిక సంక్షేమమే ఎజెండాగా అలుపెరుగని పోరాటం చేస్తానన్నారు. నాపై నమ్మకంతో నియమించిన మంత్రి శ్రీధర్ బాబుకు,ఐఎన్ టియుసి సెక్రటరీ జనక్ ప్రసాద్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సత్యవతి రాథోడ్

తొలి అక్షరం/డోర్నకల్,బుద్దారం ఎప్రిల్ 10: డోర్నకల్ మాజీ కౌన్సిలర్ బోడ అమల హరిలాల్ నాయక్ గారి కుమారుడు దేవీలాల్ వివాహ రిసెప్షన్ కు మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ హాజరయ్యారు. బుద్దారం లో ఏర్పాటు చేసిన వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులు దేవీలాల్, హిమబిందు లను ఆశీర్వదించారు. వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న నూతన దంపతులకు ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డోర్నకల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకులు మన్యు ప్యాట్నీ, మాజీ వైస్ ఎంపీపీ రాయల వెంకటేశ్వర్లు, కడెం బాబు, కిషోర్ జై, బోడ శ్రీను నాయక్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, బొమ్మకంటి వెంకట్ గౌడ్, పాల్గొన్నారు.



# హెచ్ఎంపిటిలో వృద్ధుల కొరకు ప్రత్యేక ఔట్ పేషెంట్ స్పెషాలిటీ ప్రారంభం

- వృద్ధ రోగులకు నిపుణులైన వైద్యులచే వ్యక్తిగతీకరించిన చికిత్స,సంరక్షణ
- టివైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డా.తనుగుల జితేందర్ రావు

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఏప్రిల్10: వృద్ధుల ఆరోగ్య సంరక్షణను మెరుగుపరిచే లక్ష్యంతో, హెచ్ఎంపిటి ప్రత్యేకంగా వృద్ధుల కోసం ఒక నూతన ఔట్ పేషెంట్ స్పెషాలిటీ విభాగాన్ని ప్రారంభించిందని తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ జర్నలిస్టు డా.తనుగుల జితేందర్ రావు తెలిపారు. గురువారం హోమియో వైద్య పితామహుడు డా.హనిమన్ జయంతిని పురస్కరించుకొని హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో స్ట్రీట్ నం.1 లో వృద్ధులకొరకు ప్రత్యేక ఔట్ పేషెంట్ స్పెషాలిటీని ప్రముఖ జర్నలిస్టు తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డా. తనుగుల జితేందర్ రావు చేతుల



మీదుగా ప్రారంభించారు. ముందుగా డా.శామ్యూల్ హానిమన్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. వృద్ధుల స్పెషాలిటీలో సేవలు అందించడానికి సీనియర్ హోమియోపతి వైద్యుడు డా.జి.దుర్గాప్రసాద్ రావు ప్రతి రెండు,నాలుగవ గురువారం సాయంత్రం 4గం నుండి 5గం వరకు అందుబాటులో ఉంటారని మెడికల్ డైరెక్టర్ డా.కె.గోపాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా జితేందర్ రావు మాట్లాడుతూ.... హెచ్ఎంపిటి లో వృద్ధ రోగులకు నిపుణులైన వైద్యులచే వ్యక్తిగతీకరించిన చికిత్స,సంరక్షణ అందుతుందని అన్నారు. ఈ ఔట్ పేషెంట్ స్పెషాలిటీలో వృద్ధాప్య సంబంధిత వ్యాధులైన మధుమేహం, రక్తపోటు,గుండె సంబంధిత సమస్యలు,కీళ్ల నొప్పులు, మానసిక ఆరోగ్య సమస్యలు,ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు ప్రత్యేక చికిత్స అందిస్తారనీ తెలిపారు. అంతేకాకుండా వారికి అవసరమైన శారీరక చికిత్స, పోషకాహార సలహాలు ఇతర సహాయక సేవలు కూడా అందుబాటులో ఉంటాయనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్లినికల్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి క్లినికల్ డైరెక్టర్ డా.వేణుగోపాల్ గౌరి,డా.ముస్కాన్ అగర్వాల్,డా.ఆదిత్య,డా. సి.ప్రగతి, ఇంటర్న్స్ డా.క్రిస్తా,డా.బ్యూల తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణ....సమాజ రక్షణకు సమిష్టి బాధ్యత: సీఐ గణేష్







- మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రతి కుటుంబం బాధ్యత వహించాలి: ఎస్సై ఉపేందర్

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,తొర్రూరు ప్రతినిధి(సాంబ),ఏప్రిల్10: ప్రస్తుతం మానవ సమాజం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో మాదకద్రవ్యాల వినియోగం ఒకటి. యువతను నశింపజేస్తున్న ఈ విషపు వలయం ను చేదించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరు పై ఉందని స్థానిక సీఐ గణేష్ తెలిపారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ బోలగాని రాములు అధ్యక్షతన గురువారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా సీఐ గణేష్,ఎస్సై ఉపేందర్ హాజరయ్యారు. ఈ సంధ్బంగా సీఐ గణేష్ మాట్లాడుతూ... మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిని మానసికంగా, శారీరకంగా నాశనం చేస్తుందనీ అన్నారు. ఇది ఒక వ్యక్తి వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా,కుటుంబాన్ని, సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తుందనీ అన్నారు. యువత ముఖ్యంగా విద్యార్థులు దీని పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కుటుంబ సభ్యులు పిల్లలపై నిరంతరం దృష్టి పెట్టాలని కోరారు. అనంతరం ఎస్సై ఉపేందర్ మాట్లాడుతూ...ఇటీవల మాదకద్రవ్యాల అమ్మకాలు, వినియోగం గ్రామీణ ప్రాంతాల్లో కూడా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. యువత డిప్రెషన్,ఒత్తిడి వంటి పరిస్థితుల్లోకి వెళ్లి ఈ మార్గాన్ని ఎంచుకుంటున్నారు అని అన్నారు. వారికి మానసికంగా సహాయం చేయడం,సానుకూల మార్గనిర్దేశం ఇవ్వడం సమాజ బాధ్యత అని అన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణకు కేవలం పోలీసు శాఖ మాత్రమే కాదు, ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడు కూడా బాధ్యత వహించాలి అని అన్నారు. స్కూళ్లు, కళాశాలలు నియమితంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థుల్లో జ్ఞానం జాగ్రత్త పెంచాలి అని అన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలనీ పేర్కొన్నారు. ఇప్పటికే మాదకద్రవ్యాలకు బానిసైన వారు సమాజానికి తిరిగి వచ్చేందుకు పునరావాస కేంద్రాలు, కౌన్సిలింగ్ సేవలు అవసరం అని తెలిపారు. మానసిక ఆరోగ్యం కోసం వైద్యులు,సామాజిక కార్యకర్తలు కలిసి పనిచేయాలనీ పిలుపునిచ్చారు. సమాజంలో చైతన్యాన్ని కలిగించేందుకు ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మాదకద్రవ్యాల నియంత్రణ గోడప్రతులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాంటీ డ్రగ్స్ సమన్వయకర్త డాక్టర్ పార్వతి,అధ్యాపకులు శాంతి కుమార్,రవీందర్ రెడ్డి,వాల్య నాయక్,సునీల్, అంజుమ్ ఆరా,కృష్ణవేణి,శ్రీనివాస్,విజయ్,రాధిక, రజిత తోపాటు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మీడియా సానుకూల దృక్పథాన్ని పెంచాలి

- దేశ సమైక్యతను ప్రోత్సహించే వార్తలు ఇవ్వాలి
- సమాజాన్ని చీల్చే ప్రయత్నాలు చేసేవారికి మీడియాలో ప్రాధాన్యం ఇవ్వకూడదు
- భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు
- వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ప్రతినిధులతో సమావేశం

తొలి అక్షరం/హైదరాబాద్, ఏప్రిల్ 10: సమాజంలో సానుకూల దృక్పథం పెంపొందించేలా, ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెంచేలా మీడియా కృషి చేయాలని భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు సూచించారు. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా తెలంగాణ ప్రతినిధులు గురువారం వెంకయ్యనాయుడని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ప్రచురించిన విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగ ప్రతిని వెంకయ్యనాయుడుకి అందించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడారు. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాలు సంచనాలకు దూరంగా, వాస్తవాలకు దగ్గరగా సమాచారాన్ని ఇవ్వాలన్నారు. సమాజ నిర్మాణంలో, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాల్సిన మీడియా విశ్వసనీయతను పోగొట్టుకోకూడదని



సూచించారు. పాత్రికేయులు నిత్యం దేశహితాన్ని దృష్టిలో పెట్టుకోవాలన్నారు. దేశానికి హాని కలిగించే వార్తలను, సమాచారాన్ని ప్రోత్సహించకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆ ప్రభుత్వం మన దేశానిదని గ్రహించాలని, అందుకే దేశానికి హాని కలిగించే విధంగా వార్తలు రాయకూడదని సూచించారు. దేశ సమైక్యతను ప్రోత్సహించే వార్తలు, ప్రకృతి వనరులను పరిరక్షించే విధంగా ప్రోత్సహించే వార్తలు రావాలన్నారు. "జర్నలిజం అంటే ఏ ఇజం వైపు మొగ్గు చూపకుండా నిజం మాత్రమే వినిపించే, చూపించే విధంగా ఉండాలి. కొంతమంది నేతలు సమాజాన్ని చీల్చే విధంగా, కులమత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నారు. జర్నలిస్టులు అటువంటి వారికి ఏమాత్రం ప్రాధాన్యం ఇవ్వకూడదు. జాతీయతా భావాన్ని పెంచే విధంగా, సమాజాన్ని ఐక్యంగా ఉంచడానికి పాటుపడే నేతలకు మద్దతుగా జర్నలిస్టులు, మీడియా ఉండాలి." అని సూచించారు.

### వక్ఫ్ సవరణ చట్టంపై

వక్ఫ సవరణ చట్టంపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ విశాల హితాన్ని దృష్టిలో ఉంచుకుని దీన్ని ఎవరూ వ్యతిరేకించకూడదన్నారు. ధర్మకార్యాలకు ఇచ్చిన ఆస్తులు దుర్వినియోగం కాకుండా చూసేందుకు తీసుకొచ్చిన ఈ చట్టాన్ని అందరూ గౌరవించాలన్నారు. వక్ఫ ఆస్తులు కొంత మంది స్వార్థపర వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా చూడడమే ఈ చట్టం ఉద్దేశమన్నారు.

### భాష హుందాగా ఉండాలి

కొంత మంది రాజకీయ నేతలు వాడుతున్న అభ్యంతకర భాషపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ రాజకీయాల్లో ఉన్నప్పుడు భాష హుందాగా ఉండాలన్నారు. బూతులు మాట్లాడే నేతలకు పోలింగ్ బూత్ లలో సమాధానం చెప్పాలని తాను ఎప్పుడూ చెబుతుంటానని, ప్రజలు అలాంటి నేతలకు బుద్ధి చెప్పడం మనం చూశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా – తెలంగాణ గౌరవ అధ్యక్షులు నందనం కృపాకర్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సిద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ అధ్యక్షుడు జోశ్యుల బాలకృష్ణ, హైదరాబాద్ కార్యదర్శి పి. కోటిరెడ్డి పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులపై అధికారుల సమీక్ష

● జిల్లా డిఆర్‌డిఓ మధుసూదన్ రాజు



**తొలి అక్షరం/నరసింహుల పేట ఏప్రిల్ 10:** ఉపాధి హామీ పథకం కింద మండలంలోని అన్ని గ్రామాల్లో కూలీలకు పనులు కల్పించాలని జిల్లా అధికారి.డి ఆర్ డి ఓ పిడి మధుసూదన్ రాజు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బంది, పీల్డ్ అసిస్టెంట్లతో గ్రామపంచాయతీ కార్యదర్శులతో బుధవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరుగుతున్న పనుల గురించి సమీక్షించిన ఆయన వచ్చే వారం చేపట్టబోయే పనుల గురించి సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు ముగిశాయని, ఈ నేపథ్యంలో పనులు కోరిన ప్రతి కుటుంబానికి వందరోజుల పనిని కల్పించాలని ఆదేశించారు. ఉపాధి కూలీలకు ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు పని కల్పించాలని అధికారులకు సూచించారుపని దినాలను పంచాయతీల వారీగా విభజించి ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్‌కు టార్గెట్‌లను నిర్దేశించినట్లు పేర్కొన్నారు. టార్గెట్ ప్రకారం పనుల డిమాండ్లు పెట్టి ప్రతి గ్రామంలో కూలీలకు వి?ధిగా పనులు కల్పించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పనుల్లో క్వాలిటీ, క్వాంటిటీ వుండే విధంగా కూలీలతో పనులు చేయించాలన్నారు. ఏప్రిల్, మేలో ఎండల తీవ్రతను దృష్టిలోవుంచుకుని ప్రభుత్వం రోజువారీ కూలీల వేతనాన్ని పెంచిందన్నారు. మండుటెండలో కాకుండా ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే కూలీలతో పనులు చేయించాలని చెప్పారు. ప్రతి పనికి విధిగా ఫోన్‌లో ఫోటోలు, వీడియోలు తీసి భద్రపరచుకోవాలని అధికారులు అడిగినప్పుడు వాటిని ఆధారంగా చూపించాలని పేర్కొన్నారు. ఎంపీడీవో కిన్నెర యాకయ్య. ఈసీ,టెక్నికల్ అసిస్టెంట్లు , శ్రీలత. సావిత్రి. పంచాయతీ కార్యదర్శులు మరియువివిధగ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు టీ మాణిక్యం తో పాటు తదితరులుపాల్గొన్నారు

# క్రీడల వలన శారీరక దారుఢ్యం పెరుగుతుంది...

● శారీరక దారుఢ్యంతో మానసిక ప్రశాంతత లభిస్తుంది ● మామిడిపల్లిలో ఎంపిల్ - 9 క్రికెట్ టోర్నమెంట్ ● ముఖ్యఅతిథిగా హాజరై ఎంపిల్ -9 క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి ● బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి





**తొలి అక్షరం/నందిగామ, ఏప్రిల్10:** క్రీడల వలన శారీరక దారుఢ్యం పెరుగుతుందని, శారీరక ధారుఢ్డం పెరగడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, మానసిక ప్రశాంతత వలన క్రీడల్లో నైపుణ్యాలు మెరుగుపరుచుకునేందుకు అవకాశం లభిస్తుందని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. రంగా రెడ్డి జిల్లా నందిగామ మండలం మామిడిపల్లి గ్రామం లోఎంపిల్ -9 క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్సి నవీన్ రెడ్డి ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. క్రికెట్ టోర్నమెంటులో క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకు ఎమ్మెల్సీ నాగరికత నవీన్ రెడ్డి కొద్దిసేపు వారితో క్రికెట్ ఆట ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల వలన క్రీడాకారుని లోపల దాగి ఉన్న సహజ నైపుణ్యాలు బయటికి వెలువడుతాయని, అంతర్గత నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని, గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారులు ఎదగాలనేదే తన ఉద్దేశం అని, క్రీడాకారులు పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కట్న మాదవి రవీందర్, మాజీ సర్పంచ్ కవిత శ్రీనివాస్, ఉపసర్పంచ్ లు సత్యనారాయణ, హన్మంత్ రెడ్డి, సోఫియా షఫీ, వార్డ్ మెంబెర్స్, రఘుపతి రెడ్డి, వెంకటేష్ రెడ్డి, అబ్బాస్, ప్రభు, బీఆర్ఎస్ నాయకులు ప్రతాప్ రెడ్డి, మొయినోదిన్, ఆశ్రప్, పురుషోత్తం రెడ్డి, వినోద్, అన్వార్ రాంరెడ్డి, ఆంజనేయులు గౌడ్, రాంచెంద్రయ్య, క్రిష్ణ రెడ్డి, రవీందర్ రెడ్డి, మధు, చంద్రశేఖర్ రెడ్డి, రాజు, మనోహర్, నిర్వాహకులు చిట్టీ, చందు, మజీద్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ గడువు పెంచినందుకు కృతజ్ఞతలు

● షాద్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ గౌడ్

● ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను సన్మానం చేసిన రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు



**తొలి అక్షరం/షాద్ నగర్,ఏప్రిల్10:** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎల్ఆర్ఎస్ 25 శాతం ఇవ్వడం చాలా మంచి పరిణామం అని అన్నారు షాద్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ గౌడ్ (రాజు గౌడ్ ).అయితే ఎల్ ఆర్ ఎస్ చేయించు కోవడానికి చివరి తేది 31.03.2025 ముగిసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం దానిని 30.04.2025 వరకు పెంచడం వల్ల చాలా మందికి ఉపయోగం పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో షాద్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు కబీర్ అహ్మద్, జనరల్ సెక్రటరీ మంచిరేవుల అశోక్, ఎండి. అజ్మాత్, ఎండి, ఖలేదు, దాస రమేష్, సబుల రమేష్, శ్రీనివాస్ చారి, శ్రీను, రఘు, దర్శన్, యాదగిరి, పవన్‌లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలిసి శాలువ తో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.



# నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**తొలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 10:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామంలో ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కృషితో నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో గురువారం బురహానపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నుండి 5 లక్షలు సీడీఎఫ్ నుంచి 15 లక్షలు సీసీ రోడ్లు నిర్మాణం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు పాల్గొని వారు మాట్లాడుతూ గ్రామాలలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సిసి రోడ్డు మంజూరు చేయడం అభినందనీయమని తెలిపారు. పనులు సకాలంలో నాణ్యతతో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని వారు అధికారులుకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ ప్రజా పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అభివృద్ధిని అడ్డుకోవద్దని అన్నారు. వారితోపాటు జిల్లా నాయకులు కోట వెంకటరెడ్డి నల్ల శ్రీకాంత్ రెడ్డి మచ్చ వెంకట నరసయ్య కొండి సోమయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ బానోతు నరేష్ నాయక్ గ్రామ నాయకులు షేక్ అమీన్ సాబ్ మహేందర్ కొమరయ్య సూత్రపు వెంకన్న బానోతు బోడియ బానోతు హరి మక్కల వెంకటనారాయణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని అంబేద్కర్ సెంటర్లో నెక్కొండ మండలానికి చెందిన భారతి మండల సమాఖ్య అధ్యక్షురాలు మార్త లావణ్య ఆధ్వర్యంలో మహిళా శక్తి లో భాగంగా మహిళా సంఘాలకు వీఎల్ఆర్ (వడ్డీ లేని రుణాలు) ఇచ్చినందుకు గాను,కృతజ్ఞతతో నెక్కొండ మండల కేంద్రానికి చెందిన స్పందన, రుద్రమదేవి, భాగ్యలక్ష్మి, జ్యోతి తదితర గ్రామైక్య సంఘాల లీడర్లు, మరియు సభ్యులు అందరూ కలిసి ఈరోజు మండలంలోని అన్ని గ్రామాల మహిళా సంఘాలకు రెండు కోట్ల 38 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు ( వి ఎల్ ఆర్) ఇచ్చినందుకు, మరియు భారతి మండల సమాఖ్య కు బస్సు కొనుగోలు చేయుటకు గాను 30 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, హాజరై మాట్లాడుతూ నెక్కొండ మండలంలోని మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని, తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తోందని వాటిని ఉపయోగించుకోవాలనికోరారు. నెక్కొండ భారతి మండల సమాఖ్య వారి ఆధ్వర్యంలో జరిగిన,ఈ కార్యక్రమంలో ఏపిఎం బూరుగు శ్రీనివాస్, సీసీ రవీందర్, మహిళా సంఘం ప్రతినిధులు రాపాక యమున, శ్రీదేవి, రాధిక, స్రవంతి , కొత్తకొండ సరళ,రామారపు శిరీష, వినోద, , విజయ, మాధవి, ఝాన్సీ, రావుల మంజుల, దివ్య, పలుసం ప్రసన్న, గడ్డం విజయ, వివో ఏ లు మూసిన అరుణ, పెండ్యాల శ్రీలేఖ, ఈదునూరి వెంకటరమణ, కొంకాల సతీష్, ఏకాంబరం, స్వామి, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# పరిధి దాటి వైద్యం చేయకండి: ఎమ్మెల్యే శంకర్

● షాద్ నగర్ ధన్వంతరి వైద్యుల సంఘం సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

● ప్రజలు మీపై ఉంచిన అపార నమ్మకాన్ని వమ్ము చేసుకోకండి

● సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్10:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలో ఆర్ఎంపీలు, పీఎంపీలు పరిధి దాటి వైద్యం చేస్తున్నారని ఈమధ్య కొన్ని వార్త పత్రికల్లో కథనాలకు అనుగుణంగా రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి పలు క్లినిక్లను సీజ్ చేసిన విషయం మనందరికీ తెలుసు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని ఉద్దేశంతో షాద్ నగర్ ధన్వంతరి వైద్యుల సంఘం ఈరోజు పట్టణంలో ఆర్ఎంపీలు పీఎంపీలు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ధన్వంతరి వైద్యుల సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఆర్ఎంపీలు పీఎంపీలు తమ పరిధి దాటి వైద్యం చేస్తున్నారన్న విషయం తన దృష్టికి వచ్చిందని తమ స్థాయిలకు మించి వైద్యం అందిస్తున్నట్లు ఈ మధ్య కొన్ని వార్తాపత్రికల్లో వచ్చిన వార్తలు అందరికీ తెలుసు అని గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపి పిఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని మెరుగైన వైద్యం కోసం పేషంట్ల స్థాయిలను బట్టి పెద్ద హాస్పిటల్ లకు పంపించాలని అలాకాకుండా స్థాయికి మించి అన్ని చికిత్సలు మీరే అందిస్తున్నట్లు వార్తలు వినబడుతున్నాయని ప్రజల్లో మీపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేసుకోవద్దని ఇలాంటి సంఘటనలపై ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని అవసరమైతే క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడడం లేదని అన్నారు. అలాగే ప్రభుత్వ వైద్యాధికారుల సూచనలు సలహాలు తప్పకుండా తీసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని అన్నారు. త్వరలో ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా షాద్నగర్ శాఖ డాక్టర్ల ఆధ్వర్యంలో ధన్వంతరీ వైద్యుల సంఘం సభ్యులతో కలిసి సమావేశం ఏర్పాటు చేస్తానని అన్నారు.








# యూనియన్ బ్యాంకులో ఉచిత కంటి వైద్య పరీక్షలు

**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు లో ఘనంగా జిల్లా కేంద్రంలోని వైద్య హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించిన బ్యాంకు ఆవరణలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు .అన్ని వర్గాల ప్రజలకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇండియన్ బ్యాంక్ మేనేజర్ నరేష్, శరత్, కంటి హాస్పిటల్ కోఆర్డినేటర్ సతీష్, శరత్ కంటి హాస్పిటల్ ఆప్తమాసిస్ట్ నవీన్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్ట్‌లకు ఘన సన్మానం

● నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ హరిబాబు



**తొలి అక్షరం/నర్సంపేట, ఏప్రిల్ 10:** వరంగల్ జిల్లా కమిటిలో నూతనంగా ఎన్నికైన నర్సంపేట డివిజన్ కు చెందిన టీయుడబ్ల్యూజె ఐజెయు జర్నలిస్టులు వరంగల్ జిల్లా కోశాధికారి కోదాటి గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు మహాదేవుని జగదీష్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కందుల శ్రీనివాస్ గౌడ్, శీలం రమేష్,కంచర్ల కుమార్, మహమ్మద్ చాంద్ పాషా, పల్లెల్ల సోమేశ్వర్ రావు లను నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్‌శాఖమూరి హరిబాబు లు మార్కెట్‌కమిటి కార్యాలయంలో శాలవాలతో ఘనంగా సన్మానించారు.

# నేడు వరంగల్‌లో జాబ్ మేళా

- నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి

- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పిలుపు

**తొలి అక్షరం/హనుమకొండ, ఏప్రిల్ 10:** తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రిగా తాను ప్రత్యేక చొరవ తీసుకొని ఏప్రిల్ 11న వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు టాస్క్ వారి సౌజన్యంతో జాబ్ మేళా నేడు(శుక్రవారం) జరగనుంది. వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సురేఖ సూచించారు. ఈ మేరకు మంత్రి సురేఖ గురువారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. వరంగల్ జిల్లా యువతీ యువకులందరూ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని, తమ పేరును నమోదు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. నిర్వాహకులు విడుదల చేసిన పోస్టరులో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎన్ రోల్ చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలన్నారు. శుక్రవారం ఉదయం 9:30 గంటల నుండి వరంగల్ లోని ఎంకే నాయుడు హొటల్స్, కన్వెన్షన్ లో ప్రారంభం అవుతుందని మంత్రి గుర్తు చేశారు.



# అర్హులైన ప్రతి కార్డుదారునికి సన్న బియ్యం అందజేయాలి

**● జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్..**







**తొలి అక్షరం/నెల్లికుదురు, ఏప్రిల్ 10:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకంలో రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి బియ్యం అందజేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్ రేషన్ డీలర్లకు సూచించారు.గురువారం మహబూబాబాద్ జిల్లా నెల్లి కుదురు మండల పరిధిలో అమలుతున్న ప్రజాసంక్షేమ పతాకాలపై అరా తీశారు.ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుదారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలువేసవి నేపథ్యంలో జిల్లాలో ప్రజలకు ఇబ్బంది లేకుండా తగిన జాగ్రత్త లుజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, తో కలిసి జిల్లాలో ఆకస్మిక పర్యటనలు చేశారు.నెల్లికుదురు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు దారుల ఆన్లైన్ నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు.దరఖాస్తుదారులకు కావలసిన అన్ని ఏర్పాట్లను సేవా కేంద్రంలో ఏర్పాటు చేయాలని సూచించారు. దరఖాస్తుదారులకు ఈ పథకంలో వర్తించే అన్ని వివరాలు తెలియజేయాలని సూచించారు. నెల్లికుదురు మండలం రేషన్ దుకాణం నెంబర్ 1, ను తనిఖీ చేసి డీలర్ మద్ది బుజ్జమ్మ తో మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అర్హులైన రేషన్ కార్డు దారులందరికి అందించాలని సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రస్తుత ఎండాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్స్ పరిధిలలో ముందస్తు వైద్య క్యాంపులు నిర్వహించాలని తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని ఆరోగ్యపరంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.కాగా సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో జిల్లా కలెక్టర్ భోజనం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మహబూబాబాద్ మండలం, జరుపులతండ గ్రామ పంచాయతీ, పరిధిలోని చీకటి చింతల తండలోనీ సన్న బియ్యం లబ్ధిదారులైన బానోతు గోవింద్ గృహంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, స్థానిక తహసిల్దార్ భగవాన్ రెడ్డి, తదితర అధికారులు,ఈ సందర్భంగా కలెక్టర్ గోవిందు కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.లబ్ధిదారుడు బానోత్ గోవిందు మాట్లాడుతూ, ప్రభుత్వం సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టి ప్రతి పేదవాడి కుటుంబం కడుపునిండా భోజనం చేయడం జరుగుతుందని, ఈ పథకం ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, నెల్లికుదురు తాసిల్దార్ రాజు, మహబూబాబాద్ తాసిల్దార్ భగవాన్ రెడ్డి, ఎంపీడీవో రఘుపతి రెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు.

## పోషణ్ అభియాన్‌లో బాగంగా రక్త హీనతపై అవగాహన

**- పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి సూపర్ వైజర్ ప్రతిభ**



**తొలి అక్షరం/కోరుట్ల ఏప్రిల్ 10:**కాశిబాగ్ అంగన్వాడి సెంటర్లో రక్త హీనత పై గర్భిణీలకు బాలింతల కు కిషోర బాలి కలకు అవగాహన కల్పించారు.ఆరు సం వత్సరాల పిల్లలకు సూచీ శు భ్రత రక్త హీ నత పై అవగాహన కల్పించారు.ఈ సం దర్భంగా సూపర్ వైజర్ ప్రతిభ మాట్లా డుతూ గర్భిణీలు ఆకు కూరలు పాలు బె ల్లం తినడం వలన రక్త హీనత ను తగ్గిం చుకోవచ్చు అంతే కాక శిశువుల్లో ఇన్ఫె క్షన్ ను నివారించవచ్చు చేతులు కడ గటం పై తల్లులకు అవగాహన కల్పిం చారు.ఈ కార్యక్రమంలో టీచర్లు అను రాధ,సంగీత,గర్భిణీలు,బాలింతలు ఆ యా స్వరూప,తదితరులు పాల్గొన్నా రు.

## బార్ కౌన్సిల్ అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం



**తొలి అక్షరం/కోరుట్ల ఏప్రిల్ 20:** హిందూసేన పాతబస్తీ యూత్ ఆ ధ్వర్యంలో బార్ కౌన్సిల్ అధ్యక్షులు గా,ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన కంతి మోహనరెడ్డి,పసునూరి శ్రీనివాస్ ల ను ఘనంగా సన్మానించిన హిందూసేన -పా తబస్తీ యూత్ సభ్యులు. బండా రి శ్రీకాంత్,తునికి ఆనంద్, తి ప్పరపు లక్ష్మణ్,యామ రఘు,రాంపెల్లి శ్యామ్,నాంపల్లి అరుణ్,వన్నెల శేశి, ద్యా వనపల్లి కార్తీక్,మ్యాన సతీష్,సోమా సు రేష్,మార్గం సాయి,జిందం సాయి, మం చికట్ల రమేష్ తదితరలు పాల్గొన్నారు

## మెట్ పల్లి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శికి సన్మానం



**తొలి అక్షరం/కోరుట్ల ఏప్రిల్ 10:** ఇటీవల మెట్ పల్లి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్ని కైన పసునూరి శ్రీనివాస్ ను మెట్ పల్లి పట్టణం దుబ్బ వాడకి చెందిన 21 వార్డు సంఘం ఆధ్వ ర్యంలో గురువారం ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పద్మశాలి సమాజానికి చెందిన న్యా యవాది శ్రీనివాస్ న్యాయవాదుల సం ఘానికి ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావ డం మాకెంతో గర్వంగా ఉందన్నారు.సంఘం అధ్యక్షులు భీ మానతి సత్యనారాయణ నాయకులు అందే ఉదయ్ కుమార్,చిలుక లక్ష్మణ్, పోతు రామ్ దాస్,భీమానతి ప్రకాష్, చం ద్రకాంత్,బాస రవి,బి. స త్యం, తిరున గరి కిషోర్,చాడ సురే ష్ తదితరులు పా ల్గొన్నారు.

## నేడు ఆర్.కృష్ణయ్యకు పూలే ఎక్సలెన్సీ అవార్డు-25



**హైదరాబాద్, ఏప్రిల్ 10 (తొలి అక్షరం) :** గత 50 ఏళ్లు గా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల పి ల్లల చదువులు చదువుకోవాలని ఉద్యోగాలు చేయాలని అభివృద్ధి చెందాలని ఉద్యమాలు చేస్తూ అనేక విషయాలు అనేక విజయాలు సాధిస్తున్న ఆర్.కృష్ణయ్య సేవలకు గాను ఈ సంవత్సరం మాత్మ జ్యోతి రావు పూలే అవార్డు-25 తో పాటు రూ.1 లక్ష నగదును ప్రధానం చేస్తున్నట్టు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 11న మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతిని పురస్కరించుకొని విద్యానగర్లోని బీసీ భవన్ లో సాయంత్రం 5 గంటలకు ఈ అవార్డు ప్రదానం చేస్తామని తెలిపారు.

## స్వరాష్ట్రాన్ని సాధించి దేశంలో నెంబర్ 1గా నిలిపాం

**● అభివృద్ధి అంటేనే తెలంగాణ రాష్ట్రం అనే స్థాయిలో ప్రగతి సాధించాం**

**● కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన జనాలు కెసిఆర్ పాలనను మరువ లేకపోతున్నారు**

**● మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ● వరంగల్ రజతోత్సవ సభ వాల్ రైటింగ్ చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ● వరంగల్ సభను విజయవంతం చేయాలని పిలుపు**







**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్10:** తెలంగాణ ప్రజల కలను నెరవేర్చడంతో పాటు రాష్ట్ర అభివృద్ధిని కనులారా చూపించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కిందని, స్వరాష్ట్రాన్ని సాధించి దేశంలోనే నెంబర్ 1 అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దింది బీఆర్ఎస్ పాలన అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. గురువారం షాద్ నగర్ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో బీఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభ వాల్ పెయింటింగ్ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలు గర్వపడేలా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, ప్రజల మన్ననలను పొందిన ప్రభుత్వం కెసిఆర్ ది అని గుర్తు చేశారు. రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్లు, ఆసరా పెన్షన్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల అండగా నిలిచారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నేటికీ కేసీఆర్ పాలనను ప్రజలు మర్చిపోలేకపోతున్నారని, మరో మారు కెసిఆర్ నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజితోత్సవ సభను విజయవంతం చేసేందుకు గ్రామాల నుంచి వందలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్ మాజీ కౌన్సిలర్లు కానుగు ఆనంతయ్య, యుగంధర్, వెంకట్రాంరెడ్డి, చింటూ, బచ్చలి నరసింహా, నాయకులు శ్రవణ్ పట్వారీ, పిల్లి శేఖర్, చెట్ల నరసింహా, సుధీర్, భిక్షపతి, నందిగామ శ్రీనివాస్, చిన్న యాదగిరి, నరసింహా, గుండు అశోక్, రమేష్, శబ్బీర్, రాములు, పులిజాల నవీన్, అద్నాన్, మెహరాజ్, శ్రీకాంత్ గౌడ్, వెంకటేష్ గుప్తా, గుడ్డు యాదవ్, నవీన్ దుమ్మని, సంతోష్ నాయక్, సుశాంత్, శీలం శ్రీకాంత్, రాజశేఖర్, నార్ల శ్రీనివాస్, సంజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మహా పాదయాత్ర మూడవ రోజు..

**● ఎండను లెక్కచేయని కార్యకర్తల ఉత్సాహాన్ని మెచ్చుకున్న నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి..**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్10:** రంగారెడ్డి జిల్లా,షాద్‌నగర్ నియోజకవర్గంలో చౌడమ్మ గుట్ట నుండి యాదగిరి గుట్ట వరకు జరుగుతున్న బీజేపీ మహా పాదయాత్ర మూడవ రోజుకు విజయవంతంగా అడుగుపెట్టింది. ఎండిన ఎండ, దూసుకొనే పొడవు మార్గం ఇవేమీ మన బీజేపీ కార్యకర్తలను ఆపలేకపోయాయి. ఈ రోజు పాదయాత్రలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు శ్రీ నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. భారీగా కార్యకర్తలు, యువత పాదయాత్రలో పాల్గొనడం చూసి ఆయన ఉత్సాహంతో మాట్లాడుతూ. ఈ ఎండ తట్టుకొని, నలుదిశలా పాదయాత్రకు నడుస్తున్న మీ నిబద్ధత చూసి గర్వంగా ఉంది. మీరు లాంటి కార్యకర్తలే భాజపా బలమూ, భవిష్యత్తు కూడా. మీరు ఉంటే కాంగ్రెస్ రాక్షస పాలన మట్టుపడటం ఖాయం అని గర్జించారు. పాదయాత్ర గ్రామాల్లోకి అడుగుపెట్టిన ప్రతిసారి జనాల నుండి నినాదాలు బాజాలు, పూలతో స్వాగతం ఇదే ప్రజల మనస్సుల్లో భాజపా పట్ల నమ్మకానికి నిదర్శనం. ప్రజల మద్దతుతో షాద్‌నగర్ నుంచే తెలంగాణలో మార్పు కొలదిద్దుతామని నేతలు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాల పాలన, అమలు కాని హామీలు, ప్రజల భూముల అమ్మకాలు ఇవన్నీ జనాల మనస్సుల్లో వ్యతిరేకతను పెంచాయని ఈ పాదయాత్ర ద్వారా ప్రతి ఇంటికీ బీజేపీ ధ్వని చేర్చుతామని చెప్పారు.

## గిరిజన ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

**● రావుల ప్రమోద్ రెడ్డి - కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు**





**తొలి అక్షరం/చిన్న గూడూరు ఏప్రిల్ 10:** గిరిజన ఎమ్మెల్యే, విద్యావంతుడు, వైద్యుడు, ప్రజా నాయకుడు, డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత డాక్టర్ రామచంద్రనాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలని రావుల ప్రమోద్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డోర్నకల్ నియోజకవర్గంలో గిరిజనులు ఎక్కువ ఉండి పేద కుటుంబంలో జీవిస్తున్నారని వెనుకబడిన ప్రాంతంగా ఉందని అన్నారు. ఈ డోర్నకల్ నియోజకవర్గం నుండి గిరిజనుల అభివృద్ధి కోసం ఎమ్మెల్యేగా డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ కి గిరిజనులు అధిక ఓట్లు వేసి 53 వేల మెజార్టీ పై చిలుకుగా గెలిపించుకున్నారని అన్నారు. ఈ ప్రాంతం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ కు కచ్చితంగా మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని అన్నారు. అప్పుడే ఈ ప్రాంతం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తన వైద్య వృత్తితో గత రెండు దశాబ్దాలుగా వైద్య వృత్తిలో అనేకమంది పేద, బడుగు బలహీన వర్గాలకు వైద్య సేవలు అందించడం జరిగింది. మరియు గిరిజన తండా గూడాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి పేద గిరిజన బిడ్డలకు అనేక సేవలందించడం జరిగిందన్నారు. రామచంద్రు నాయక్ 2 దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి నీకార్సయినా కాంగ్రెస్ కార్యకర్తగా వారు ప్రజలకు సేవలందించారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీనీ అధికారలోకి తీసుకరావాడని అహర్నిశలు కష్టపడి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి అని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలను పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ఇందిరమ్మ రాజ్యం అంటేనే బడుగు బలహీనుల కాంగ్రెస్ పార్టీ అనీ నమ్మి భవిష్యత్తులో రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడానికి అనేక రకాలుగా కష్టపడుతున్నారని అన్నారు. అందుకోసం డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రు నాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రావుల ప్రమోద్ రెడ్డి కోరారు.

## ఘనంగా షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వార్షికోత్సవం






**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్10:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కె.శంకరయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సభాధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.కమల కళాశాల విద్యా సంవత్సరం 2024-25 వార్షిక నివేదిక అందించారు. అందులో భాగంగా కళాశాల స్థాపించబడి, 16 సంవత్సరాలు పూర్తయ్యాయని, 2024వ సంవత్సరంలో కళాశాల న్యాక్ బిం గ్రేడ్ సాధించిందని, 2024-25 విద్యా సంవత్సరంలో నిష్ణాతులైన టీచింగ్ ఫ్యాకల్టీ సహకారంతో విద్యార్థులు విద్యతో పాటు పలు సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల ద్వారా తమ నైపుణ్యాలను అభివృద్ధి పరుచుకున్నారన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పలాది శ్రీనివాసులు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కళాశాలకు ఎంతగానో సహకారం అందించారని పేర్కొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్చి, తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని, సెల్ ఫోన్ తో కాకుండా పుస్తకాలతో స్నేహం చేయాలని కోరారు. కార్యక్రమానికి కళాశాల సాంస్కృతిక శాఖ కన్వీనర్ డా.ఎస్.రవి ప్రసాద్ సమన్వయ కర్తగా వ్యవహరించగా, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ సి.శాంతి, ఐ.క్యూ.ఎ.సి. కోఆర్డినేటర్ డి.దేవయ్య, మండల ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ చెన్నయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాలరాజ్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక , క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు.

# వరుస సినిమాలతో బిజీగా ప్రభాస్

**• యాడ్స్ కోసం పనిచేయలేనంటూ..తిరస్కరణ**




రెబల్ స్టార్ ప్రభాస్ వరుస చిత్రాలు లైన్‌లో పెట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ లిస్ట్‌లో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాజా సాబ్' సినిమాను పూర్తి చేసే పనిలో ఉన్నాడు. మరోవైపు హను రావిపూడి తో 'ఫౌజీ' చిత్రంలోను నటిస్తూ బిజీగా ఉన్నారు ప్రభాస్. ఈ రెండు ప్రాజెక్టులు ఇలా ఉంటే మరోవైపు సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ 'స్పిరిట్' కోసం ప్రభాస్‌ని సరికొత్త లుక్‌లో రెడీ చేస్తున్నారు. అలాగే ప్రశాంత్ నీల్, నాగ్ అశ్విన్ లు సలార్ 2, కల్కి 2 సీక్వెల్స్ లను తెరకెక్కించే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఇలా తీరిక లేకుండా గడుపుతున్న ప్రభాస్‌కు వరుస ఆఫర్లు వచ్చి పడుతున్నాయి. టాప్ డైరెక్టర్లు, టాప్ ప్రొడ్యూసర్లు ప్రభాస్ తో కలిసి పని చేయాలని ఎదురుచూస్తున్నారు. కానీ ఇప్పటికే పలు ప్రాజెక్టులకు సైన్ చేసిన ప్రభాస్ నిర్విరామంగా, ఏ మాత్రం ఖాళీ లేకుండా ఆ సినిమాలను పూర్తి చేస్తున్నాడు. ఇలాంటి సమయంలో ప్రభాస్‌కు ఒక బ్రాండ్ అడ్వర్టైజ్‌మెంట్‌లో నటించాలని ఆఫర్ వచ్చిందంట. కేవలం త్రీ వర్కింగ్ డేస్‌కి గాను ప్రభాస్‌కు ఏకంగా రూ.25 కోట్లు ఆఫర్ చేశారట. ప్రభాస్ మాత్రం సింపుల్‌గా నో చెప్పారట. కమర్షియల్ యాడ్స్‌లో నటిస్తూ ఇప్పటికే మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్ పెద్ద మొత్తంలో ఛార్జ్ చేస్తున్నారు. కానీ ప్రభాస్ ఉన్న బిజీ షెడ్యూల్ కారణంగా ఇది అయ్యే పని కాదని,నో చెప్పేశారట.


# అల్లు అర్జున్ -అట్లీ కాంబినేషన్

**హీరోయిన్‌గా సమంత అంటూ వార్తలు**

కోలీవుడ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో, అల్లు అర్జున్ తన కొత్త సినిమాను చేయనున్నాడనే వార్త ముందు నుంచి వినిపిస్తుననప్పటి.. ఈ విషయాన్ని బన్నీ బర్త్ డే సందర్భంగా అధికారికంగా ప్రకటించారు మేకర్స్. ఈ సినిమాకు సంబంధించి ఓ కాన్సెప్ట్ వీడియోని కూడా వదిలారు. కాగా ఈ ప్రాజెక్టు ఇంటర్నేషనల్ రేంజ్ లో తెరకెక్కబోతున్నట్లుగా చూపించారు. అయితే అల్లు అర్జున్ తన తదుపరి చిత్రాని నిజానికి త్రివిక్రమ్‌తో వస్తుంది అనుకున్నారు. కానీ 'పుష్ప 2' లాంటి సూపర్ సక్సెస్ వచ్చిన తర్వాత, త్రివిక్రమ్ లాంటి తెలుగు కే పరిమితమైన దర్శకుడితో చేస్తే ఆయన మార్కెట్ పడిపోతుందనే ఉద్దేశ్యంతో అల్లు అర్జున్ అట్లి తో సినిమా చేయడానికి కమిట్ అయ్యినట్లు- టాలీవుడ్ టాక్. ఇక.. ఈ సినిమాలో అల్లు అర్జున్‌కి జోడీగా ఏ హీరోయిన్ నటిస్తుందా అనే చర్చ అప్పుడే మొదలైంది. అయితే అందుతున్న సమాచారం ప్రకారం ఈ భారీ బడ్జెట్ సినిమాలో బన్నీకి జోడీగా సమంతని తీసుకోబోతున్నారట. అవును.. సమంత



ఇప్పుడు గ్లోబల్ బ్యూటీ కాబట్టి ఈ పాన్ ఇండియా సినిమాలకి పర్ఫెక్ట్ ఛాయిస్ అని సామ్‌ని సెలక్ట్ చేసినట్లు-గా వార్తలు వినపడుతున్నాయి. ప్రజంట్ 'పుష్ప' తో అల్లు అర్జున్‌కి పాన్ ఇండియా ఇమేజ్ వచ్చింది. ఇక అట్లీ- ఎలాగూ 'జవాన్' తో బాలీవుడ్ లో రూ.1000 కోట్ల క్లబ్లో చేరాడు. కాబట్టి ఈ ముగురి కాంబినేషన్ అంటే బిజి నెస్‌కి బాగా హెల్ప్



అవుతుందని సమంతని సెలక్ట్ చే శారట. దీని గురించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

# రెడీ అవుతోన్న రానానాయుడు వెబ్ సిరీస్2



వెంకటేష్, రానా కాంబోలో తెరకెక్కిన 'రానానాయుడు' వెబ్ సిరీస్ ఎలాంటి హిట్ అందుకుందో తెలిసిందే. 2023 మార్చిలో రిలీజ్ కాగా బోల్డ్ అంశాలతో ఈ సిరీస్‌ను తెరకెక్కించిన తీరుపై చాలా విమర్శలు వచ్చాయి. ఫ్యామిలీ హీరోగా వెంకటేష్‌కు ఉన్న ఇమేజ్‌ను ఈ సిరీస్ కొంత డ్యామేజ్ చేసింది. దాంతో సెకండ్ సీజన్‌లో బోల్డ్‌నెస్ బాగా తగ్గించినట్లు- సమాచారం. ఇక 'రానా నాయుడు' సీజన్ 2కు సంబంధించిన షూటింగ్ పార్ట్ చాలా రోజుల క్రితమే పూర్తయినట్లు వార్తలు వినిపంచగా.. తాజాగా ఈ మూవీపై ఓ అప్‌డేట్ వైరల్ అవుతోంది. డీజే టిల్లు హీరో సిద్ధు జొన్నలగడ్డ నటించిన 'జాక్' ప్రీ రిలీజ్ ఈవెంట్ రీసెంట్ గా హైదరాబాద్‌లో జరిగింది. ఈ వేడుకకు రానా దగ్గుబాటి ముఖ్య అతిథిగా హాజరు కాబోతున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. కానీ వేడుకలో రానా దగ్గుబాటి కనిపించలేదు. అయితే రానా దగ్గుబాటి రాకపోవడం పై ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సిద్ధు జొన్నలగడ్డ క్లారిటీ ఇచ్చాడు. రానా ముంబాయిలో 'రానా నాయుడు' వెబ్‌సిరీస్‌కు డబ్బింగ్ పనిలో ఉన్నాడు అని తెలిపాడు. ఇక ప్రస్తుతం వెంకటేష్‌తో పాటు- రానా తమ పాత్రలకు డబ్బింగ్ చెబుతోన్నట్లు తెలిసింది. అంతే కాదు మే నెలలోగా ప్రీ ప్రొడక్షన్ పనులు మొత్తం కంప్లీట్ చేసి, జూన్‌లో ఈ వెబ్‌సిరీస్ ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారట. కాగా నెట్‌ప్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్న ఈ సీజన్ 2లో వెంకటేష్, రానాతో పాటు- అర్జున్ రాంపాల్, కృతి కర్బందా, సుర్వీన్ చావ్లా కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. యాక్షన్ -క్రైమ్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ వెబ్‌సిరీస్‌కు కరణ్ అన్షుమాన్, సూపర్న్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు.

# విశ్వంభర నుంచి 12న రామరామ లిరికల్ సాంగ్





మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న తాజా చిత్రం విశ్వంభర. బింబిసారా దర్శకుడు వసిష్ఠ మల్లిడి డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమా సోషియో ఫాంటాషి నేపథ్యంలో తెరకెక్కుతుంది. చిరు సరసన కోలీవుడ్ స్టార్ బ్యూటీ- త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి స్పందన లభించింది. చాలా కాలంగా సెట్స్ పై ఉన్న విశ్వంభర నుండి ఈ మధ్య రిలీజ్ అవుతున్న పోస్టర్స్ లో చిరు లుక్ మెగా ఫ్యాన్స్ ను ఫుల్ ఖుషి చేసింది. వింటేజ్ చిరు ఈజ్ బ్యాక్ అనేది కామెంట్స్ వినిపించాయి. ?ఆ సంతోషాన్ని మరింత రెట్టింపు చేసేందుకు యూనిట్ మరో గుడ్ న్యూస్ చెప్పింది. విశ్వంభర ఫస్ట్ లిరికల్ సాంగ్ రిలీజ్ డేట్ ప్రకటించింది. ఈ నెల 12 న హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వంభర ఫస్ట్ లిరికల్ ' రామ రామ' సాంగ్ ను రిలీజ్ చేయనున్నారు. అందుకు సంబంధించి అధికారక పోస్టర్ రిలీజ్ చేసారు మేకర్స్. ఆస్కార్ విన్నర్ ఎం ఎం కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. చిరు నుండి లాంగ్ గ్యాప్ తర్వాతవస్తున్న సినిమా కావడంతో మెగా స్టార్ ఫ్యాన్స్ విశ్వంభరపై భారీ అంచనాలు పెట్టు-కున్నారు. జగదేక వీరుడు అతిలోక సుందరి వంటి సినిమా రాబోతోందని అభిమానులు భావిస్తున్నారు. సోషియో ఫాంటాసి కథ నేపథ్యం కావడంతో గ్రాఫిక్స్ వర్క్ డీలే అవడంతో విశ్వంభర రిలీజ్ డేట్ ఎప్పుడనేది క్లారిటీ లేదు. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ లో కూడా రిలీజ్ డేట్ వేయలేదు మేకర్స్.

# మరో దయ్యం కథతో... వస్తోన్న రామ్‌గోపాల్ వర్మ



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ సక్సెస్ అందుకుని చాలా కాలమైంది. ప్రయత్నాలైతే చేస్తున్నాడు గానీ ఫలితం మాత్రం దక్కడంలేదు. ఆ సినిమా తీస్తాను? ఈ సినిమా తీస్తానని ప్రకటనలు చేస్తున్నాప్పటికి. అవి అక్కడికే పరిమితం అవుతున్నాయి తప్ప ప్రకటించిన ఏ ప్రాజెక్ట్ కూడా కార్యరూపం దాల్చడం లేదు. ఇటీవలే మళ్లీ పాత వర్మని చూపిస్తానని ప్రామిస్ చేసాడు. ఈ నేపథ్యంలో తాజాగా వర్మ మరో కొత్త చిత్రాన్ని ప్రకటించాడు. అది కూడా దెయ్యం మీద. కెరీర్ ఆరంభంలో వర్మ 'భూత్' '12 వ అంతస్థు', 'రాత్రి', 'కౌన్', 'దెయ్యం', 'మర్రి చెట్టు-' లాంటి చాలా సినిమాలతో ప్రేక్షకుల్ని భయపెట్టి సక్సెస్ అయిన సంగతి తెలిసిందే. హర్రర్ మూవీస్ బాగా తీసేవాడు. ఈ నేపథ్యంలో తాజాగా వర్మ 'పోలీస్ స్టేషన్ మే భూత్' అనే కొత్త హారర్ చిత్రాన్ని ప్రకటించారు. 'మీరు చనిపోయిన వారిని చంపలేరు' అనేది ట్యాగ్‌లైన్. ఇందులో మనోజ్ బాజ్‌పేయ్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు. స్టోరీకి సంబంధించి ఇంకా లోతును వర్మ పంచుకున్నారు.. 'మనం భయపడినప్పుడు పోలీసుల దగ్గరకు వెలతాము. కానీ పోలీసులు భయపడినప్పుడు ఎక్కడికి పరిగెత్తుతారు? అన్న పాయింట్ మీదనే కథాంశం తిరుగుతుంది. ఒక ఘోరమైన ఎన్‌కౌంటర్ తర్వాత ఓ పోలీస్ స్టేషన్ దెయ్యాల స్టేషన్‌గా మారుతుంది. గ్యాంగ్‌స్టర్ల దయ్యాల నుండి తప్పించుకోవడానికి పోలీసులందరూ భయంతో పరిగెత్తుంటారు' అని తెలిపాడు. కాగ తన మాటలో ఈ సినిమాపై వర్మ చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నట్లు- కనిపిస్తున్నారు. ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉన్నాయి.





# రవితేజ 'మాస్ జాతర' నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్

మాస్ మహరాజా రవితేజ హిట్టు కొట్టి చాలా కాలమవుతుంది. అప్పుడెప్పుడో ధమాకాతో హిట్టు అందుకున్న ఈ మాస్ హీరో ఆ తర్వాత మళ్లీ విజయం చూడలేదు. గతేడాది వచ్చిన ఈగల్, మిస్టర్ బచ్చన్ చిత్రాలు పరాజయం అందుకున్నాయి. దీంతో ఎలాగైన హిట్టు కొట్టాలనే కసి మీదా ఉన్నాడు. ఈ క్రమంలోనే ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. 'మనదే ఇదంతా' ట్యాగ్‌లైన్. ఈ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం మే 9న థియేటర్‌లలో సందడి చేయనుంది. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్.

# కథాబలం లేకుండా కామెడీ..చేయాలనుకున్నారు

**• తికమక పెటించిన జాక్**

సిద్ధు జొన్నలగడ్డ, వైష్ణవి చైతన్య, ప్రకాశ్‌రాజ్, నరేశ్, రాజేశ్ ఖట్టర్, బ్రహ్మాజీ, వీటీవీ గణేశ్ తదితరులు నటించిన జాక్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. జోష్‌కు మారుపేరైన ఆయన 'బొమ్మరిల్లు' భాస్కర్‌తో జట్టు- కట్టి 'జాక్ - కొంచెం క్రాక్' అంటూ ఆశ్చర్యపరిచారు. 'బేబి' ఫేం వైష్ణవి చైతన్య కథానాయికగా నటించడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఫీల్‌గుడ్ మూవీలకు కేరాఫ్ అడ్రస్ అయిన 'బొమ్మరిల్లు' భాస్కర్ ఎలాంటి ప్రభావం చూపించారన్నదే ముఖ్యం. పాబ్లో నెరుడా అలియాస్ జాక్ (సిద్ధు జొన్నలగడ్డ) చురుకైన నేటితరం యువకుడు. జీవితంలో ఏం చేసినా అందులో ఫన్ ఉండాలనేది సిద్ధాంతం. ఫన్ లేకుండా చేసే పని నరకంతో సమానమని నమ్ముతుంటాడు. అతని తత్వం నచ్చకపోవడంతో చాలా ఇంటర్వ్యూల్లో తిరస్కరణకి గురవుతాడు. దేశాన్ని రక్షించడంలో ముందుండే 'రా' విభాగంలో చేరాలని ఇంటర్వ్యూకి వెళతాడు. అందులో ఎంపిక కాకముందే ఆపరేషన్ బటర్ ఫై పేరుతో ఓ మిషన్ మొదలుపెడతాడు. తనలాగే 'రా' విభాగంలో చేరాలనుకున్న ఐపీఎస్ అధికారి రంగనాథ్‌తో కలిసి పొంచి ఉన్న ఉగ్ర ముప్పుని పసిగట్టి, వాళ్లని పట్టుకునేందుకు రంగంలోకి దిగుతాడు. మరి ఉగ్రవాదుల పన్నాగాన్ని జాక్ తిప్పికొట్టాడా?'రా'లో అతనికి ఉద్యోగం వచ్చిందా లేదా అన్నదే చత్రకథ. దేశానికి ముందుంటూ శత్రువుల కుట్రల నుంచి కంటికి రెప్పలా కాపాడేదే 'రా' ..అంటూ ఆ విభాగం ఎంత కీలకమైందో ఈ సినిమాలో దర్శకుడు చెప్పాడు. అలాంటి కీలక




విభాగం ఎంత పకడ్బందీగా పనిచేస్తుందో.. దేశభద్రత, ప్రతిష్టకి సంబంధించిన ఆ వ్యవహారాలు ఎంత సీరియస్‌గా సాగుతుంటాయో ఊహించుకోవచ్చు. అలాంటి నేపథ్యాన్ని 'ఫన్' కోణంలో ఆవిష్కరించాలని ఎవరైనా అనుకుంటారా? కానీ, ఆ అవసరం బలంగా పడినట్టుంది దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్‌కు. 'టిల్లు స్క్వేర్' తర్వాత సిద్ధు జొన్నలగడ్డ చేసిన చిత్రమిది. టిల్లులా ఫన్ పంచుతాడనే అంచనాలతో ప్రేక్షకులు వస్తే? ఆ అంచనాకి తగ్గట్టుగా హీరో అల్లరి చేయకపోతే ప్రేక్షకులు నిరుత్సాహపడతారేమోననే సందేహాలు బలంగా వెంటాడినట్టు-న్నాయి. అందుకే సన్నివేశాల్ని టిల్లు ఇమేజ్‌కు అనుగుణంగా మార్చేసి, 'రా' విభాగంలోకి తీసుకెళ్లి అల్లరి చేయించాడు. ఎదురుగా ఉన్నది ఉగ్రవాదులైనా, రా అధికారులైనా ఇంకెవరైనా సరే ఓ ఆట ఆడుకుంటూ ఉంటాడు జాక్. ఐపీఎస్‌గా పనిచేస్తున్న రంగా దగ్గరికి వెళ్లి 'నువ్వూ, నేను రా ఏజెంట్స్, మనం ఓ మిషన్‌లో భాగంగా పనిచేస్తున్నామని తన చుట్టూ తిప్పుకొంటాడు హీరో. పోనీ, ఇంతా చేసి కడుపుబ్బా నవ్వించారా అంటే అదీ లేదు. అటు- 'రా' విభాగంలో కనిపించే సీరియస్‌నెస్ లేక, ఇటు- జాక్ చేసిన అల్లరి టిల్లు తరహాలో ఫన్ పంచలేక... సినిమా రెంటికీ చెడ్డ రేవడిలా తయారైంది. జోక్ కాదు ఫన్ అనే ఓ మాట ఈ సినిమాలో ఓ చోట వినిపిస్తుంది. కానీ, 'రా' నేపథ్యాన్ని, రా ఏజెంట్స్‌ని చూపించిన తీరు చూస్తే ఇదంతా ఓ పెద్ద జోక్ అనిపించక మానదు. హీరో పాత్ర, ఫిలాసఫీ విషయంలో మాత్రం బొమ్మరిల్లు భాస్కర్ మార్క్ కనిపిస్తుంది. ప్రథమార్థం పర్వాలేదనిపించినా, ద్వితీయార్థంలో విషయమేమీ లేదు. నేపాల్‌కి మారిన కథ ఏ దశలోనూ ఆసక్తిని రేకెత్తించదు. చాలా వరకూ సన్నివేశాలు ఊహకు అందేలా సాగుతుంటాయి. పతాక సన్నివేశాలు తేలిపోయాయి.